సంప్రదాయ సంకీర్తనల తరగతులు

అంబర్‌పేట, జనవరి 28 : సాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు బ్యాచ్‌లలో సంప్రదాయ సంకీర్తనల తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ వసుధామూర్తి తెలిపారు. ఈ తరగతులు ఆన్‌లైన్(జూమ్) ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు. మొదటి బ్యాచ్ ప్రతి సోమవారం, గురువారం సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు, రెండో బ్యాచ్ ప్రతి మంగళ, శుక్రవారాలు ఉదయం 11.30 నుంచి 12.30 వరకు ఉంటాయని చెప్పారు. 16 సంవత్సరాలపై బడిన వారు ఈ క్లాసులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 8374927736 లో సంప్రదించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణాదిత్య, బి.లక్ష్మయ్య, పర్వతాలు, నాయక్, ఉమారావు

కాచిగూడ, జనవరి 28 : రాష్ట్ర జూనియర్ కాలేజెస్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఆ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.పర్వతాలుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్కు నాయక్, మహిళా కార్యదర్శి డాక్టర్ కె.ఉమారావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జక్కయ్య తో కలిసి ఇంటర్మీడియట్ కమిషనర్ ఎస్.కృష్ణాదిత్య ఆవిష్కరించారు.

31న మార్కండేయ జయంతి

రచ్చ శ్రీనివాస్

అంబర్‌పేట, జనవరి 28 : సేవా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన శ్రీ మార్కండేయ జయంతి, పల్లకిసేవ ఊరేగింపును పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ తెలిపారు. జయంతిని పురస్కరించుకొని బాగ్‌అంబర్‌పేట పోచమ్మబస్తీలో గణపతి హోమం, మధ్యాహ్నం పల్లకి సేవ, అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు



శివం రోడ్డు ఏటీఐ గోడను ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

అంబర్‌పేట, జనవరి 28 : అంబర్‌పేట శివం రోడ్డు ఏటీఐ గోడను ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంగళవారం ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అటునుంచి వెళ్తున్న స్థానికులు గమనించి ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది నీటితో మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విద్యార్థులకు ట్రాఫిక్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ హరినాథ్‌రెడ్డి, చిత్రంలో ఎన్‌సీసీ విద్యార్థులు

అబిడ్స్, జనవరి 28 : ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సర్దార్ పటేల్ కళాశాల చైర్మన్ పి.హరినాథ్‌రెడ్డి కోరారు. పద్మారావు నగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలకు ఎన్‌సీసీ విద్యార్థులకు నిర్వహించిన ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వలన ప్రమాదాలను నివారించ వచ్చని అన్నారు. కళాశాల కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఆది అంతం లేకుండా విస్తరిస్తున్న నగరంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవచ్చన్నారు. ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ సి. రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు ఇతరులు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ ఎస్. సంపత్‌కుమార్, సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆర్‌టీఓ ఎన్. వై. స్వామి పాల్గొన్నారు.

లయన్స్ డే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్..

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను తిలకించేందుకు వచ్చే సందర్శకులను కనువిందు చేసేందుకు ఎగ్జిబిషన్ సొసైటీ కల్చరల్ ప్రోగ్రామ్స్ సబ్ కమిటీ కన్వీనర్ ముఖ్తార్ హైదర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో లయన్స్ డే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి. కన్వీనర్ ముఖ్తార్ హైదర్‌ను లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు సత్కరించారు బాబు రావు, సునీల్ కుమార్, దీపక్, ఎస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, జనవరి 28

సందర్శకులకు పార్కింగ్ వసతిని పెంచాలి

వంశ తిలక్, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు

అబిడ్స్, జనవరి 28 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌కు వచ్చే సందర్శకుల కోసం గతంలో మాదిరిగా మెట్రో రైలు మార్గం కింద, రోడ్డుకు ఇరు వైపులా ద్విచక్ర వాహనాలు, కార్లను పార్కింగ్ చేసుకునేందుకు పోలీసులు ఏర్పాట్లు చేయాలని ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు డాక్టర్ వంశ తిలక్ కోరారు. ఎగ్జిబిషన్ మైదానంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఘన చరిత్ర కలిగిన నుమాయిష్ ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఐతే సందర్శకులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు జీహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు మొజాంజాహి మార్కెట్ నుంచి మొదలుకుని నాంపల్లి తాజ్ ఐలాండ్ వరకు రహదారి వెంట ద్విచక్ర వాహనాలు, కార్లను పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసే వారన్నారు. అంతే కాకుండా భీంరావు బాడ ఖాళీ స్థలంలో కూడా వాహనాలను పార్కింగ్ చేసే వారని, ఈ సంవత్సరం కూడా ఆయా స్థలాలలో వాహనాలను పార్కింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నుమాయిష్ సందర్శనకు వచ్చే సందర్శకులకు ఎలాంటి పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చూడాలని పార్కింగ్ సదుపాయాలను మెరుగు పరిస్తే సందర్శకులు మరింత మంది నుమాయిష్ సందర్శనకు తరలి వస్తారని తెలిపారు.

మెహిదీపట్నంలో నాంపల్లి ఎమ్మెల్యే పర్యటన

ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడానికి బస్తీలు, కాలనీలలో పర్యటిస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం నందినగర్‌లో ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహంగీర్ ఎమ్మెల్యేకు కాలనీ సమస్యలు విన్నవించారు. రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి తగిన పనులు చేపడతామని అన్నారు. – మెహిదీపట్నం

ఉద్యోగులపై జరుగుతున్న వివక్షను నిరసిస్తూ ధర్నా

వాణిజ్య పన్నుల శాఖలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై జరుగుతున్న వివక్షను నిరసిస్తూ నాంపల్లిలో గల వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయం ముందు మంగళవారం భోజన విరామ సమయంలో చేపట్టిన ధర్నాలో పాల్గొన్న సంఘం అధ్యక్షుడు శ్యామ్ తదితరులు. – సుల్తాన్‌బజార్

సన్మానం

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సన్మానిస్తున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రతినిధులు

అంబర్‌పేట, జనవరి 28 : పద్మశ్రీ అవార్డును పొందిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రతినిధులు మంగళవారం డీడీ కాలనీలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరన్న, రాష్ట్ర కో-కన్వీనర్ పాతనబోయిన సంతోష్, టీఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి గణేశ్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జిలానీల నాగన్న, జనగామ జిల్లా అధ్యక్షుడు ఏదునూరి నరేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మాచెర్ల అర్జున్, సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ, నాయకులు కొత్ర సంపత్, బోర నర్సింహ మంద కృష్ణను కలిసి పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు.

ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్ విజేతలకు సత్కారం

విద్యార్థులకు అవార్డులు బహూకరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, జనవరి 28 : ఐటీసీ యొక్క ప్రతిష్టాత్మక ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం-వెల్బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్(డబ్ల్యూఓడబ్ల్యూ) నిర్వహించిన వార్షిక చాంపియన్‌షిప్ ఇంటర్‌స్కూల్‌రీసైక్లింగ్ చాంపియన్‌షిప్ 2024-25 విజేతలను మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్ ఘనంగ సత్కరించిందింది. ఐటీసీ వావ్. వెల్బీయింగ్ అవుట్ అఫ్ వేస్ట్ ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్ షిప్ అవార్డులప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి, తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్య కమిషనర్, ఈవీ నరసింహా రెడ్డి, ఐటీసీ లిమిటెడ్ -పేపర్స్‌బోర్డ్స్ స్పెషాలిటీ ఫెవర్స్ డివిజినల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజేశ్ తదితరులు పాల్గొని అర్హులైన విద్యార్థులకు అవార్డులు, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రాజేశ్ పొన్నూరు కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛభారత్ అనేది వ్యక్తిగత స్థాయిలో మాత్రమే కాకుండా బహిరంగ ప్రదేశాలలో కూడా పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం ముఖ్యమైన అంశం అని అన్నారు.

అరుదైన సినీ దర్శకులలో శ్యాం బెనగల్ ఒకరు

నిజాం కళాశాలలో ప్రముఖ సినిమా దర్శకులు శ్యాం బెనగల్ చిత్రపటానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఓయు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, శ్యామ్ బెనగల్ సతీమణి నీరా శ్యాం, కూతురు ప్రియా, దర్శకులు బి. నర్సింగరావు, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సామాజిక స్పృహతో సినిమాలు నిర్మించారని గుర్తు చేసుకున్నారు. – (సుల్తాన్‌బజార్)

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

రోడ్డు భద్రతా మాసోత్సవాలను మంగళవారం టోలిచౌకి షేక్‌పేట్ వద్ద ఉన్న జి. నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజ్‌లో మెహిదీపట్నం పశ్చిమ మండలం ఆర్టీవో అధికారులు నిర్వహించారు. ఈ సంధ్యంగా ఆర్టీవో జి. రవికుమార్ విద్యార్థులకు పలు ట్రాఫిక్ అంశాలపై అవగాహన కల్పించారు. వాహనాలను వేగంగా నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమనిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్టీవో జి. రవి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు సింగం శ్రీనివాస్, సి.శ్రీనివాస్ రావు, వెంకటసురేశ్, ఏఎంవీఐలు అఖిల, కోటిరెడ్డి పాల్గొన్నారు. – మెహిదీపట్నం, జనవరి 28

ఫిబ్రవరి 7న లక్షడప్పుల కార్యక్రమానికి తరలిరావాలి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 వ తేదీన నిర్వహించనున్న లక్షడప్పుల చప్పుడు కార్యక్రమానికి తరలిరావాలంటూ కార్వాన్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో లంగర్‌హౌస్‌లో డప్పుల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, దేవ్‌రాజ్, జెన్న సుధాకర్, మాతంగి రమేశ్ తదితరులు పాల్గొని డప్పులను జోరుగావాయించారు. – మెహిదీపట్నం, జనవరి 28

కండూరి క్రిష్ణమాచారికి సన్మానం

తెలంగాణ దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కండూరి క్రిష్ణమాచారి అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సేవలను గుర్తించి నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి పాల్గొని శాలువాతో సత్కరించారు. – (సుల్తాన్‌బజార్)

సమస్యల పరిష్కారానికి కృషి



స్థానికుల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్, మణియార్‌పట్టి, కుచ్చిగూడ, మోతిమార్కెట్ తదితర బస్తీలలో మంగళవారం పాదయాత్ర నిర్వహించి లోప్రెషర్ వాటర్ సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, జలమండలి ఏఈ భావన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్‌యాదవ్, రాజేందర్, భీంరాజ్,వినోద్, అశీష్, సంతోష్, రవియాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 28

31న గోషామహల్ బంద్ చేస్తాం

అబిడ్స్, జనవరి 28 : గోషామహల్ పోలీస్ స్టేడియం స్థలంలో ఉస్మానియా దవాఖాన నిర్మాణానికి ఈ నెల 31వ తేదీన శంకుస్థాపన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో గోషామహల్ ప్రాంతంలో బంద్‌ను పాటించనున్నట్లు గోషామహల్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు వినోద్ యాదవ్ తెలిపారు. పరిసర ప్రాంతానికి చెందిన ప్లై వుడ్, హార్డ్ వేర్, కిరాణ జనరల్ మర్చంట్ అసోసియేషన్‌లు కూడా బంద్‌లో పాల్గొంటాయని తెలిపారు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న గోషామహల్ ప్రాంతంలో ఉస్మానియా దవాఖానాను నిర్మించ వద్దని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా ఉస్మానియా దవాఖానాను నిర్మించేందుకు నిర్ణయించడం పట్ల వినోద్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆసుపత్రిని నిర్మిస్తే నీరు కలుషితం కావడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటుతాయని, ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రరూపం దాల్చడం ఖాయమన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా బస్తీవాసులతో కలిసి రావాలని కోరారు.

ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు, ప్రతినిధులు

కాచిగూడ, జనవరి 28: ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహాసభ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమర మాట్లాడుతూ.. తెలంగాణలో 18 శాతం జనాభా కలిగిన మున్నూరుకాపులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మంత్రి పదవి కూడ ఇవ్వాలేదని, ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని, వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు దమాషా ప్రకారం మున్నూరుకాపులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రభుత్వం సమూచిత స్థానం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్నేళ్లుగా పిల్లి శ్రీనివాస్‌రావు కోర్టును తప్పుతోవ పట్టిస్తూ, ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ, మన్నూరుకాపులను భ్రష్టుపట్టిస్తున్నాడని ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌కుమార్, మానిక్‌ప్రభు,శ్రీకాంత్, హనుమంతరావు, సురేశ్‌బాబు,దత్తామూర్తి, గోపాల రాధకృష్ణ, రవీందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, రవికాంత్‌రావు, పవన్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, భాస్కర్, ప్రమోద్‌కుమార్,కట్టెల సుభాష్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

కలుషిత మంచినీటి సమస్యను అరికట్టండి

నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీలో కలుషిత మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ వై.అమృత వాటర్ వర్క్స్ అధికారులకు చెప్పారు. కొన్ని రోజులుగా ఈ కాలనీలో మంచినీరు కలుషితమై వస్తుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, మంగళవారం ఆమె వాటర్‌వర్క్స్ సెక్షన్ మేనేజర్ రోహిత్‌ను పిలిపించి సమస్యను చూపించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. – అంబర్‌పేట, జనవరి 28

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసిన మిట్టా శ్రీనివాస్, స్వతంత్రకళా, పాండురంగారావు తదితరులు

కాచిగూడ, జనవరి 28: నిరుద్యోగ యువతీయువకులు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మిట్టా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మిట్టా శ్రీనివాస్, మిట్టా స్వతంత్ర కళా అన్నారు. కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు, మిట్టా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కాచిగూడలో నిర్వహించిన ఉచిత కంప్యూట శిక్షణ పొందిన 90 మంది విద్యార్థులకు మిట్టా శ్రీనివాస్, స్వతంత్రకళా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు దేశంలోని ఏ ప్రాంతంలో నైనా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఐఐటీలో శిక్షణ తరగతుల కోసం ముంబాయి ఐఐటీతో ఎంఓయూ చేసుకున్నట్లు వారు వెల్లడించారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు చైర్మన్ తోట రఘునాథరావు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులకు రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వినోద్‌కుమార్, మనోహర్‌రావు, రాజేందర్, ఆకుల పాండురంగారావు, రాఘవేందర్, సూర్య ప్రకాశ్, సాయిబాబా, శివుడు, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్‌పాత్ సుందరీకరణ పనులు పరిశీలన

కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి చౌరస్తాలో పుట్‌పాత్‌ల సుందరీకరణ పనులను జీహెచ్ ఎంసీ అధికారులు నాణ్యతతో పూర్తి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఈఈ వెంకటేశయ్య, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్‌లతో కలిసి ఎమ్మెల్యే పుట్‌పాత్‌ల సుందరీకరణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పనులలో నాణ్యతను పాటించాలని అన్నారు. – మెహిదీపట్నం, జనవరి 28

వ్యభిచార గృహ నిర్వాహకుడి అరెస్టు

రాజేశ్‌కుమార్

సుల్తాన్‌బజార్, జనవరి 28 : వ్యభిచార గృహాన్ని నడుపుతున్న ఓ వ్యక్తిని సుల్తాన్‌బజార్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ ఎస్. శ్రీనివాసాచారి తెలిపిన ప్రకారం.. ఇసామియాబజార్‌లో పిట్టి రాజేశ్‌కుమార్ వ్యభిచార గృహాన్ని నడిపిస్తుండగా విశ్వనీయ సమాచారం మేరకు సోమవారం దాడి చేసి అదుపులోకి తీసుకుని విచారించారు. కాగా పోలీసు విచారణలో రాజేశ్‌కుమార్ గత కొంతకాలంగా వినయ్‌సింగ్‌తో కలిసి వ్యభిచార గృహాన్ని కొనసాగిస్తున్నట్లు తేలడంతో అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

తప్పించుకు తిరుగుతున్న దొంగ అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న నాంపల్లి రైల్వే పోలీసులు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 28 : దొంగతనాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. నాంపల్లి రైల్వే పోలీస్ సీఐ బి. ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ మక్తా ప్రాంతంలో సోఫాలకు మరమ్మతు పనులు చేసుకుని జీవనం సాగించే మహ్మద్ యూసఫ్(21) నాంపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో మంగళవారం అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. అతని వద్ద నుంచి రూ.4.5 లక్షల విలువగల 56గ్రాముల బంగారు ఆభరణాలు, ఓ ఫోన్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. తనిఖీలలో పాల్గొన్న సిబ్బంది నర్సింగ్ రాథోడ్, జి. సాయికుమార్, షకీల్ పాషా, ఇస్మాయిల్ షరీఫ్‌లను ఉన్నతాధికారులు అభినందించినట్లు ఆయన తెలిపారు.

మరోసారి కూలిన గోషామహల్ నాలా పైకప్పు

● నాలాలో పడి పోయిన కారు, ఆటో ● పై కప్పు మొత్తం పునర్నిమించాలని స్థానికుల డిమాండ్

నాలాలో పడి పోయిన కారు, ఆటో, ఇతర వాహనాలు, సామగ్రి

అబిడ్స్, జనవరి 28: గోషామహల్ నాలా పైకప్పు మరోసారి కుప్ప కూలింది. అధికారులు ఓ వైపు మరమ్మతు పనులు చేపడుతూండగా మరోవైపు కూలుతూ వస్తోంది. అయినా అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జనవరి 11న కూలిన నాలా పైకప్పు..

జనవరి 11వ తేదీన మరమ్మతు పనులు జరుగుతుండగా నాలాపై శ్లాబ్ వేసేందుకు అవసరమైన రెడీ మిక్స్ సిమెంట్ లోడ్‌తో వచ్చిన వాహనం నిలిచిన ప్రాంతంలో కూలి ఆ వాహనం అందులో పడి పోయింది. కాగా అధికారులు ఆ వాహనాన్ని తొలగించి నాలా మరమ్మతు పనులు తిరిగి ప్రారంభించారు. కానీ అదే నాలా మంగళవారం రాత్రి మళ్లీ కుప్పకూలింది. దీంతో స్థానికులు అధికారులతీరు దున్నపోతుమీద రాళ్లవాన పడ్డ చందంగా ఉందని ఎద్దేవా చేస్తున్నారు. అక్కడ నిలిపిన కారు, ఆటోతో పాటు పలు సామాగ్రి నాలాలో పడి పోయింది. ఈ నాలా పై కప్పును దారుస్సలాం చౌరస్తా నుంచి గోషామహల్ పోలీస్ స్టేడియం ప్రహరీ వరకు నూతనంగా నిర్మించాలని నమస్తే తెలంగాణ అధికారులను అప్రమత్తం చేసినా అవేమి పట్టించుకోక పోవడంతో మళ్లీ పై కప్పు కూలింది. అదృష్టవశాత్తు కూలిన ప్రాంతం లో వాహనాలు మాత్రమే ఉండడంతో ఎ లాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. అ నుకోకుం డా ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యులని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని మొత్తం పై కప్పు తిరిగి నిర్మించాలని కోరుతున్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన నాయకులు..

బీజేపీ నాయకులు ఆల పురుషోత్తం, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, సురేశ్ ముదిరాజ్‌లతో పాటు గోషామహల్ ట్రాఫిక్ ఏస